## ఘనంగా అటల్ బిహారి వాజిపేయి 99 వ జయంతి వేడుకలు

మడకశిర డిసెంబర్ 25 ప్రభాతవార్త:



అటల్ బిహారీ వాజపేయి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు

భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు వెుట్టవెుదటి జాతీయ అధ్యక్షులు సుపరిపాలన అందించిన మహా నాయకులు భారతరత్న భారత మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజిపేయి 99 వ జన్మదిన వేడుకలను కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు ఘనంగా జరుపుకొన్నారు.ఇందులో భాగంగా మడకశిర పట్టణంలోని సుకన్య ఆస్పత్రి ఆవరణంలో బుధవారం కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వాజీపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేక్‌కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎస్‌చంద్రశేఖర్ మాట్లాడుతూ అటల్ బిహారి వాజ్ పేయి భారతీయ జనతా పార్టీ తొలి అధ్యక్షుడిగా, పార్టీని అంచలంచెలుగా బలోపేతం చేస్తూ అధికారంలోకి రావడం జరిగిందన్నారు. కాంగ్రెస్సేతరా మొదటి ప్రధానమంత్రిగా కూడా అటల్ బిహారీ వాజ్ పేయి దేశానికి ప్రధానమంత్రిగా అనేక సేవలందించారు అనేకమైన ఆర్థిక సంస్కరణలు విప్లవాత్మక మైనటువంటి రక్షణ సంబంధం ప్రయోగాలు చేసి విజయం సాధించారన్నారు.అలాగే దేశంలోనే అన్ని రోడ్లను కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు కటక్ నుండి లడక్ వరకు స్వర్ణ చతుర్భుజిగా అందమైన హైవేలుగా నిర్మించాలని వారి దూరదృష్టితో రవాణా రంగంలో దేశం సర్వతోముఖాభివృద్ధి గా చెందిందని కొనియాడారు.ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రంగేగౌడ్ కిసాన్ మోర్చా అసెంబ్లీ ఇన్చార్జ్ డాక్టర్ కె ఆర్ వి గుప్తా జిల్లా కార్యవర్గ సభ్యులు సిఎల్ లెంకప్ప కిసాన్ మోర్చా మార్కెట్ యార్డు కన్వీనర్ సుబ్బరాయుడు కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు నారాయణప్ప పట్టణ ఉపాధ్యక్షులు భాను దాస్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మఠం లక్ష్మీనారాయణ నరసింహప్ప నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ కొని వ్యక్తికి తీవ్ర గాయాలు

అగళి, డిసెంబర్ 25 ప్రభాతవార్త



వాహనాలు ఢీ కొన్న దృశ్యం

మండల పరిధిలోని రామనపల్లి సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు అతి వేగంతో రావడంతో ఢీ కొన్నాయి. అందులో రామన పల్లికిచెందిన చిక్కన్నకు కాలు విరగడంతో అతన్ని హుటాహుటిన మెరుగైన చికిత్స కోసం కర్ణాటక రాష్ట్ర ఆసుపత్రికి తరలించారు. కొత్తగా అగళి మండలంలో హైవే రోడ్డు వేయడం మూలంగా తరచూ రామనపల్లి సమీపంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రమైన అగళి ఆసుపత్రిసమీపంలోని హైవే రోడ్డు దగ్గర, హుల్లేకెర కరెంట్ ఆఫీస్ వద్ద తరచూ ప్రమాదాలు జరిగి. పదుల సంఖ్యలో ప్రజలు మృత్యువాత పడ్డారు. ముఖ్యంగా హైవే రోడ్డులో హెచ్చరిక బోర్డులు లేకపోవడం, అగళి మండలంలో హైవే రోడ్డు కొత్తది కావడంతో ఆ రోడ్డును ఎలా దాటాలో అర్థం కాలేని పరిస్థితి రోడ్డు నిబంధనల గురించి రవాణా శాఖ వారు అవగాహన సదస్సులను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

రామగిరి, డిసెంబర్ 25 ప్రభాతవార్త



బాపిస్టు చర్చిలో క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోగల రామగిరి, చెర్లోపల్లి, పేరూరు, వెంకటాపురం తదితర గ్రామాలలోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాలసునీత అన్ని చర్చిలకు కేక్‌లను స్వయంగా పంపి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయా గ్రామాలలో టిడిపి నాయకులు చర్చిలకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, ప్రేమానురాగాలతో ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి చర్చి ఫాదర్‌భానురత్నం, మాజీ ఎంపిపి పరందాయయాదవ్, టిడిపి కన్వీనర్ సుధాకర్, చిత్తరంగజన్ వడ్డీ సుబ్బు, శీన, వెంకటరామిరెడ్డి, పేపర్‌శీన, అక్కులప్ప, విశ్వనాథ్, మనోహబ, తిమ్మరసు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

అమరాపురం డిసెంబర్ 25 ప్రభాతవార్త



క్రిస్మస్ వేడుకలు దృశ్యం

మండల కేంద్రంలో క్రిస్టియన్ సోదరులు సోదరీమణులు బుధవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదరులు ప్రార్థన మందిరాల యందు పాస్టర్లు ఏటి ప్రకాష్ రావు ఏసుక్రీస్తు జననం గురించి వివరించడంతోపాటు బైబిల్ గ్రంథంలో ప్రభువు రాసిన కీర్తనల గురించి వివరించారు ఈ కార్యక్రమం నందు షాసుమ ప్రార్థనమందిరం నందు ప్రశాంత్ కుమార్, దేవకుమార్, కిరణ్ కుమార్, అభిలాష్, ప్రేమకుమార్ తదితరులు పాల్గొన్నారు. చిన్నారులు ఏసుప్రభు పై పాడిన పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. అదేవిధంగా కపెర్నహోమ్ ప్రార్థన మందిరం నందు పాస్టర్లు శాంతరాజు ప్రముఖులు సల్మాన్ రాజ్, సుందర్ రాజ్ ,ప్రభాకర్ పాల్ తదితరులు పాల్గొని క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బెరక ప్రార్థన మందిరం నందు పాస్టర్ శ్రీనివాసులు ముఖ్యులు జయకుమార్, నారాయణప్ప, నరసింహప్ప, చంద్రశేఖర్ ,హలుకూరు ప్రకాష్ తదితరులు సమక్షంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా విచ్చేసిన క్రిస్టియన్లకు విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు.

## మాజీ ప్రధానికి నివాళులర్పించిన బిజెపి నాయకులు

పెనుకొండ డిసెంబర్ 25 ప్రభాతవార్త



మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి కి నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

భారతరత్న మాజీ ప్రధానిమంత్రి అటల్ బీహార్ వాజ్ పాయ్ కి బిజెపి నాయకులు నివాళులర్పించారు. బుధవారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో వాజ్ పాయ్ జయంతి సందర్భంగా నివాళులర్పించారు సభలో నియోజకవర్గం బిజెపి నాయకులు గోపీనాథ్ ఆస్ట్రేలియా మాట్లాడుతూ వాజ్. పె యి దేశానికి చేసినసేవలును ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఆయన ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు కార్యక్రమంలో బిజెపి నాయకులు రామాంజనేయులు మమత గోపీనాథ్ ముత్యాలమ్మ లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు స్వామివార్ల వస్త్రాలు బహుకరణ

అమరాపురం డిసెంబర్ 25 ప్రభాతవార్త



వస్త్రాలు ఎమ్మెల్యేకు సమర్పిస్తున్న దృశ్యం

మడకశిర నియోజకవర్గంలో ప్రఖ్యాతిగాంచిన భక్తరపల్లి శ్రీ లక్ష్మీనరసింహా స్వామి మరియు జిల్లేడగుంట శ్రీ ఆంజనేయ స్వామి వార్ల బ్రహ్మోత్సవాలు ఈనెల 13 నుంచి 19 వరకు అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రతి ఏటా బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివార్లకు ఆలయ కమిటీ వారు సమర్పించిన వస్త్రాలు స్వామివారి పాదాల చెంత ఉంచి విశేష పూజలు నిర్వహించారు. సంప్రదాయం ప్రకారం ఈ వస్త్రాలను ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజుకి వారి నివాసంలో కలిసి అందించారు. అంతేగాకుండా స్వామివారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యేకి అందించారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాలు జరిగిన తీరుపై ఎమ్మెల్యే ఆలయ కమిటీ వారిని అడిగి తెలుసుకున్నారు. భక్తులకు అందుతున్న సౌకర్యాలు, ఆలయంలో అభివృద్ధి చేయాల్సిన విషయాలపై ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు. బ్రహ్మోత్సవాలు ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించాలని భక్తులకు అన్ని వసతులు కల్పించాలని ఎమ్మెల్యే కమిటీ సభ్యులకు సూచించారు.

## విద్యుత్ చార్జీల పెంపుపై వైకాపా పోరుబాట పోస్టర్లు ఆవిష్కరణ

గుడిబండ డిసెంబర్ 25 ప్రభాతవార్త



పోరుబాట పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో విద్యుత్ చార్జీల పెంపుపై వైకాపా పోరుబాట పోస్టర్లను మండల కన్వీనర్ డిఎల్ యంజారేగౌడ్, జడ్పీటీసీ భూతరాజు వైకాపా నాయకులతో కలిసి ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా డిఎల్ యంజారేగౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో విద్యుత్ చార్జీలు విపరీతంగా పెరిగిపోయాయని దీనిని నిరసిస్తూ వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు మడకశిర నియోజకవర్గ కేంద్రంలో ప్రజలతో కలిసి విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం అందిస్తున్నామని కావున మండలంలోని వైకాపా నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జగదాంబ క్రిష్టప్ప,సోషల్ మీడియా కన్వీనర్లు రామచంద్ర, యువరాజు, దేవరహట్టి రంగాధమప్ప, జవనడుకు గిరిధర్ నాయక్,మాజీ ఫీల్డ్ అసిస్టెంట్లు మంజునాథ్, నరసింహరాజు తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు

కనగానపల్లి డిసెంబర్ 25 ప్రభాతవార్త



కేక్ కట్ చేస్తున్న చర్చి ఫాదర్ తంబి జోసెఫ్

మండల పరిధిలో ని అతి పురాతమైన చర్చి చెన్నమనాయుని కోట గ్రామంలో బుధవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిను అందంగా సుందరంగా మిరుమిట్లు గొలిపేరంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో అందంగా ముస్తాబు చేశారు. అలాగే ఉదయం నుండి చర్చి ఫాదర్ తంబి జోసెఫ్ ఆధ్వర్యంలో జోజప్ప మరియమ్మ విగ్రహాలకు అలాగే ఏసుక్రీస్తు విగ్రహానికి ప్రత్యేక పూజలు తోపాటు ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. అలాగే మండల కేంద్రంతో పాటు తగరకుంట, మామిళ్ళపల్లి, గుంతపల్లి, తల్లిమడుగుల, బాలేపాళ్యం లో ఉన్న చర్చలను ప్రత్యేకంగా అలంకరించి క్రైస్తవులు చర్చిలకు వెళ్లి ప్రత్యేక పూజలు ప్రార్థనలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

## క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న బిజెపి నాయకుడు గోపీనాథ్

- పేదలకు దుస్తులు పంపిణీ

పెనుకొండ డిసెంబర్ 25 ప్రభాతవార్త



దుస్తులు పంపిణీ చేస్తున్న బిజెపి నాయకుడు గోపీనాథ్

పట్టణంలోని జిప్సీ హాస్టల్ నిర్వహించిన క్రిస్టమస్ వేడుకలలో నియోజకవర్గం బిజెపి నాయకుడు గోపీనాధ్ (ఆస్ట్రేలియా) పాల్గొన్నారు. బుధవారం వేడుకలలో పాల్గొని హాస్టల్లో చదువుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభు యేసుక్రీస్తు యొక్క ఆశీస్సులు అందరికీ ఉండాలని ప్రార్థించారు. పేద విద్యార్థుల విద్యాభ్యాసం పై తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు అంతకుముందు కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచి క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు కార్యక్రమంలో హాస్టల్ నిర్వాహకులు భీమ్లా నాయక్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో అన్నదాన కార్యక్రమానికి రూ.10,116 విరాళం

- అన్నదాన శాశ్వత దాతగా అందించిన వీరభద్రస్వామి

ఉరవకొండ, డిసెంబర్ 25 ప్రభాతవార్త

పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో మాలదారులకు నిర్వహించే నిత్యన్నదాన కార్యక్రమానికి శాశ్వత దాతగా పట్టణానికి చెందిన డాక్టర్ శివశంకరశాస్త్రి తనయుడు వీరభద్రస్వామి 10,116 రూపాయలు అందించారని అయ్యప్పస్వామి అన్నదాన సేవా సమితి బాధ్యులు మీనుగ వెంకటేశులు బుధవారం తెలిపారు. బుధవారం ఆలయంలో అన్నదాన సేవ శాశ్వత దాత పట్టణానికి చెందిన ఎక్సైజ్‌శాఖ వి శ్రాంత ఇన్‌స్పెక్టర్ ముద్దలాపురం జానకిరాం ఆధ్వర్యంలో కొనసాగిందన్నారు. ఆలయంలో ప్రతి ఏడాది నవంబర్ 16 నుండి జనవరి 15 వరకు రోజూ మధ్యాన్నం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని ఈ పుణ్యకార్యంలో శాశ్వత దాతలుగా చేరడానికి 10,116 రూపాయలు, ఒక రోజు అన్నదానానికి 3,000 రూపాయలను దాతలు చెల్లించాలని కోరారు.

## జగన్ పాపాల ఫలితమే విద్యుత్ చార్జీల పెంపుకు కారణం..!

-విలేఖరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు

ఉరవకొండ, డిసెంబర్ 25 ప్రభాతవార్త



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పాపాల ఫలితంగానే రాష్ట్ర ప్రజలపై విద్యుత్ చార్జీల భారం పడిందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నరిశెటి విజయభాస్కర్, కార్యదర్శి మోపిడి గోవిందు, పట్టణ అధ్యక్షుడు మాదినేని రామాంజినేయులు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ దేవినేని పురుషోత్తం, ఇంద్రావతి మాజీ సర్పంచ్ యర్రగుంట్ల వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ పి.రాజేష్ తదితరులు అన్నారు. పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2014లో 22.5 మిలియన్ యూనిట్ల లోటుతో చంద్రబాబునాయుడు పాలన ప్రారంభంకాగా 2019లో టీడీపీ ప్రభుత్వం మిగులు విద్యుత్‌ను జగన్మోహన్‌రెడ్డి చేతిలో పెట్టడం జరిగిందన్నారు. మిగులు విద్యుత్‌తో పాలన ప్రారంభించి ఇతర రాష్ట్రాలకన్నా ఎక్కువ వనరులున్న రాష్ట్రంలో నేడు అంధకారం అలముకోవడానికి ప్రధాన కారణం ముమ్మాటికీ జగన్మోహన్‌రెడ్డి అవినీతి, కక్షసాధింపు విధానాలేనని విమర్శించారు. గడిచిన 5 సంవత్సరాల్లో 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై 28వేల కోట్ల రూపాయల భారం మోపారన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో మైలవరం సోలార్ ప్లాంట్లపై దాడిచేసి ధ్వంసం చేశారని చట్టవిరుద్ధంగా పీపీఏలను రద్దుచేసి నష్టపరిచి వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీశారన్నారు. అలా కాకుండా వారిని ప్రోత్సహించి ఉంటే వారి అనుభవంతో మరో 10వేల మెగావాట్ల ప్లాంట్లను ఈ పాటికే ఉత్పత్తిలోకి తెచ్చి ఉండేవారన్నారు. దీనివల్ల రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో యువతకు ఉద్యోగాలు రావడమే కాకుండా మిగులు విద్యుత్ రాష్ట్రంలో నేడు ఉండేదన్నారు. 2022-23లో పీఆర్‌సీ 8,114 కోట్లు ప్రతిపాదించగా దాదాపు 6,000 కోట్లు వసూళుకు, 2023-24లో పీఆర్‌సీ 11,826 కోట్లు ప్రతిపాదించగా 9,000 కోట్లు వసూళుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. 2022-23, 2023-24 జగన్ పాలనలో డిస్కం సర్దుబాటు ప్రదిపాదనలు వారం రోజుల వ్యవధిలో దాదాపు 16,000 నుంచి 17,000 కోట్ల రూపాయలు ట్రూఅప్ చార్జీల భారం ప్రజలపై పడిందన్నారు. ఇంతచేసి తీరా అధికారం కోల్పోయాక కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై విద్యుత్ భారం మోపుతోందని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆయన్ను ప్రజలు నమ్మే స్థితిలో లేరని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో నాయకులు ఎం.రామాంజినేయులు, ఎం.వరప్రసాద్, ఈడిగ వేణుగౌడ్, పల్లా నరసింహులు, ముద్దలాపురం రాజు, చంద్రబోస్, కురుబ రమేష్, తాజుద్దీన్, వడ్డే లాలుస్వామి, ప్రభాకర్, శంకర సుదర్శన్, బీరే శేఖర్, నిమ్మల ప్రసాద్, ఎర్రిస్వామి, నూతన్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.

## నింబగల్లులో వైభవంగా అయ్యప్పస్వామి గ్రామోత్సవం

-భక్తిశ్రద్ధలతో పడిపూజ, అగ్నిగుండం కార్యక్రమాలు

-వందలాదిగా పాల్గొన్న అయ్యప్ప మాలదారులు

ఉరవకొండ, డిసెంబర్ 25 ప్రభాతవార్త



గ్రామోత్సవంలో ట్రాక్టర్‌లో కొలువుదీర్చిన అయ్యప్పస్వామి ఉత్సవమూర్తి దృశ్యం

మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలో స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం మార్గశిర శుద్ధ దశమి బుధవారం రాత్రి అయ్యప్పస్వామి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం మాలదారుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కొనసాగింది. సాయంత్రం స్వాముల అగ్నిగుండ ప్రవేశం అనంతరం ప్రత్యేకంగా ముస్తాబు చేసిన బంగారు వర్ణ అశ్వరథంలో శోభాయమానంగా తీర్చిదిద్దిన అయ్యప్పస్వామి ఉత్సవమూర్తిను కొలువుదీర్చి మేళతాళాలు, డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. దారి పొడవునా బాణా సంచా పేల్చుతూ నృత్యాలు, భజనలు చేస్తూ అయ్యప్పను కీర్తించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పార్థస్వామి, కోటేశ్వరరావు, ధనుంజయ, మురళి, సురేష్, వందలాది మంది మాలదారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవం

మడకశిర టౌన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:



అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ రాధాకృష్ణ చేతులమీదుగా దాతలకు సన్మానిస్తున్న దృశ్యం

శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవ అంకురార్పణ మడకశిర పట్టణంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ న్యాయవాది రాధాకృష్ణ, సెక్రెటరీ సత్యనారాయణ, ట్రెజరర్ కీర్తి కృష్ణ, గురుస్వాములు రంగారెడ్డి, కార్పెంటర్ శివ, టీచర్ ప్రసాద్,బంగారు వెంకటేష్, నాగభూషణ్ రెడ్డిల ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ఆవరణంలో ఘనంగా మండల పూజలు నిర్వహించారు, నెల రోజులు నుండి మొదలుకొని డిసెంబర్ 25 వరకు మండల పూజా మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. బుధవారం రోజు ఉదయం సుప్రభాత సేవతో మొదలై దేవతామూర్తులకు విశేష అభిషేకములు నిర్వహించి గణపతి పూజ స్వస్తి పుణ్యాహవచనం రక్షాబంధనం రుత్విగ్వరణం అనుకురార్పణ ద్వజారోహణం మండపారాధన అష్టోత్తర కలశ పూజ గణపతి నవగ్రహ జయాది హోమాలు బలిహరణ పూర్ణాహుతి హరిహర సుతునకు నవవిధ అభిషేకములు అష్టాదశ అష్టోత్తర కలశ గంటాభిషేకములు పూర్ణాహుతి హారతి మహాదాశీర్వచనములు చేసిన తర్వాత బిక్షా కార్యక్రమం నిర్వహించారు , అనంతరం కన్య స్వాములతో దీపారాధన కార్యక్రమం నిర్వహించారు , ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దీక్ష పొందిన భక్తులు , పట్టణంలోని మహిళలు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన వ్యక్తి మృతి

- మరో సంఘటనలో యువకుడు మృతి

గుత్తి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీరాములు (55) అనే వ్యక్తి బుధవారం మృతి చెందారు. ఈ నెల 22న సత్రమిట్ట సమీపంలో జరిగిన ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం అనంతపురంకు తరలించారు. అక్కడ ఆయన చికిత్స పొందుతూ మృతి చెందారు. కాగా తొండపాడు సమీపంలో కర్ణాటక ఆర్టీసి బస్సు ఢీ కొని వెంగన్నపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ (24) అనే యువకుడు మృతి చెందగా మరో వ్యక్తి గాయపడ్డాడు. ఈ సంఘటనలపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పుట్టపర్తిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

పుట్టపర్తి టౌన్ డిసెంబర్ 25 ప్రభాతవార్త



ప్రార్థనలు చేస్తున్న పాస్టర్లు

క్రిస్మస్ వేడుకలు మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా జరిగాయి. బుధవారం చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు ఫాదర్లు, పాస్టర్లు నిర్వహించారు. యేసు యొక్క బోధనలు వివరించారు. మానవాళికి ఏసుక్రీస్తు శాంతిని బోధించాడని, శత్రువును సైతం ప్రేమించాలని బోధించారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రిస్టియన్లకు ఈరోజు ఎంతో పవిత్రమైన పర్వదినం అన్నారు. ప్రతి ఒక్కరూ ఏసు బోధనలు పాటించాలన్నారు. ప్రశాంతి నిలయంలో గత నాలుగు రోజులుగా ప్రత్యేక అలంకరణలో మధ్య సాయి కుల్వాన్ సభ మండపంలో సెమీ క్రిస్మస్ వేడుకలు కొనసాగాయి. విదేశాల నుంచి ఎంతోమంది ప్రశాంతి నిలయానికి చేరుకున్నారు. బుధవారం సాయి కుల్వంత్ సభ మండపంలో గల సత్యసాయిబాబా మహాసమాధి వద్ద ఈ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా దేశాల పద్ధతులలో,ఆచారాలతో ఈ వేడుకలు జరుపుకున్నారు. ఏట ప్రశాంతి నిలయంలో ఈ వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. సాయంత్రం ఏసు బోధనలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి.

## వైసీపీ జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షుడిగా గంగిరెడ్డి

పుట్టపర్తి టౌన్ డిసెంబర్ 25 ప్రభాతవార్త



శ్రీధర్ రెడ్డిని సన్మానిస్తున్న గంగిరెడ్డి

వైయస్సార్సీపి జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షుడిగా దాదిరెడ్డి గంగిరెడ్డి నియమితులయ్యారు. బుధవారం నల్లమాడ మండలం గోపేపల్లికి చెందిన గంగిరెడ్డి తనకు ఈ పదవి కట్ట పెట్టినందుకు స్థానిక వైసీపీ కార్యాలయం లో మాజీ శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీధర్ రెడ్డికి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటి ఉద్యోగులను వైసిపి మదర్దారులుగా తయారు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధిపథకాలను తెలుపుతూ అవగాహన కల్పిస్తామన్నారు. తనపైనమ్మకంతో ఈపదవి అప్పగించినందుకు జిల్లాపార్టీ అధ్యక్షులు ఉషాశ్రీ చరణ్, మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి, అధిష్టానానికి కృతజ్ఞతలు తెలుపుతూ తనకు అప్పగించిన బాధ్యతను నెరవేర్చడం జరుగుతుందన్నారు. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లమాడకు చెందిన ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గుత్తిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

గుత్తి, డిసెంబర్ 25 ప్రభాతవార్త



క్రైస్తవులు ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

గుత్తి, గుత్తి ఆర్ఎస్ పట్టణాల తో పాటు గ్రామీణ ప్రాంతాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సిఎస్ఐ చర్చి, గుత్తిఆర్ఎస్‌లోని క్యాథలిక్ చర్చి, హోరేబ్‌చర్చి, లచ్చానుపల్లి రోడ్డులో వున్న స్వస్థతశాలలో ఫాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు గావించారు. ఏసుప్రభువు బోధించిన ప్రబోధాల మేరకు ప్రతి ఒక్కరూ శాంతియుతంగా జీవించాలని ఆకాంక్షించారు. కాగా స్వస్థతశాలలో జరిగిన ప్రార్థనలో టిడిపి గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. క్రిస్మస్ పురస్కరించుకుని చర్చిలను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

## మానవుడు మహిమాన్వితుడు

డి.హిరేహాళ్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:



ఏసుప్రభువు సందేశాన్ని భక్తులకు వినిపిస్తున్న పాస్టర్

మానవుడు మహిమాన్వితుడని, మహనీయుడని ప్రపంచానికి చాటిచెప్పిన శాంతిదూత ఏసుప్రభువువని విశ్వాస ప్రార్థన మందిరం చర్చి పాస్టర్ ప్రభాకర్ తెలిపారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని బుధవారం డి.హిరేహాళ్ మండల పరిధిలోని సోమలాపురం నరగామంలోని విశ్వాస ప్రార్థన మందిరం చర్చిలో భక్తుల మధ్య పాస్టర్ ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ వెడుకల్లో చెర్లోపల్లి ఎంపీటీసీ మొండి మల్లికార్జున, ఈ గ్రామానికి చెందిన తెదేపా నాయకులు అంగడి రాజశేఖర్, భీమలింగ, శంకర్‌లు పాల్గొని శాంతి దూత సందేశాన్ని ఆలకించారు. ఈ నేపథ్యంలో ఏసుర్పభువు హింస, అహింసల గురించి ప్రపంచానికి తెలియజేసిన మొట్టమొదటి వ్యక్తి అని అందరినీ ప్రేమించడమే మానవుడి ధర్మమని అప్పుడే ప్రపంచమంతా శాంతి వెలుగుతుందని ప్రభ/ చెప్పారని ఆయన సూచించారు. సమాజినికి అధర్మపరులు కలుగుజేసే అధిక నష్టం కంటే ధర్మం తెలిసిన వ్యక్తులు ధర్మాన్ని పాటించకపోతే అలాంటి వారివల్లే సమాజానికి ఎక్కువ కీడు అభిస్తుందని పాస్టర్ ఈ సందర్బంగా భక్తులు చెప్పారు. మానవుడు తన ధర్మాన్ని పాటించి భక్తి మార్గంలో నడిచినప్పుడు ఆ భగవంతుని వద్దకు చేరి మోక్షం పొందుతారని పాస్టర్ తెలిపారు. అనంతరం చర్చిలో చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## విగ్రహ ప్రతిష్టాపనలో మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

డి.హిరేహాళ్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:



విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మెట్టు విశ్వనాథ్‌రెడ్డి, వైసిపి శ్రేణులు

మండలంలోని లింగమనహళ్లి గ్రామంలో కనకదాసు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి కుమారుడు, యువ నాయకుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా కనకదాసు విగ్రహానికి పూలమాలలువేసి ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల నాయకులు, కార్యకర్తలు తదదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ఢీ ఇద్దరికి గాయాలు

లత్తవరం షేక్షానుపల్లి గ్రామాల మధ్య ప్రమాదం

ఉరవకొండ, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని లత్తవరం షేక్షానుపల్లి గ్రామాల మధ్య బుధవారం రాత్రి ట్రాక్టర్, ద్విచక్ర వాహనం పరస్పరం ఢీకొన్న ఘటనలో షేక్షానుపల్లి గ్రామానికి చెందిన ద్విచక్ర వాహన చోదకులు కాంతప్ప, కార్తీక్ గాయపడ్డారు. గాయపడిన ఇరువురిని స్థానికులు ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందించారు. తీవ్రంగా గాయపడిన కాంతప్పను మెరుగైన చికిత్సకై అనంతపురం తరలించారు. ఘటనపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

09ATP27_09ATP27.qxd 25-12-2024 PM 10:20 Page 1




## భారత రాజ్యాంగం వర్ధిల్లాలి...! మనుధర్మ శాస్త్రం నశించాలి...!

ధర్మవరం,డిసెంబర్ 25, ప్రభాతవార్త

మనుస్మృతి దహనం చేసిన 98 సంవత్సరాలు అయిన సందర్భంగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపులో బాగంగ ధర్మవరం కాంగ్రెస్ పార్టీ, నియోజకవర్గ సమన్వాయకర్త, నరేష్ యనమల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట మనుధర్మ శాస్త్ర ప్రతుల దహనం చేయడం జరిగింది..ఈ సందర్భంగా ధర్మవరం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వాయకర్త నరేష్ యనమల మాట్లాడుతూ అతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా చెప్పుకుంటున్న మన దేశంలో ఆదునిక మనువులు రాజ్యాదినేతలై భారత రాజ్యాంగం స్తానంలో మనుస్మృతి కోత్త రూపాలలో నిరాటకంగా అమలుచేస్తున్నారు. అందులో భాగంగా మోదీ షాల ద్వయం అధికారంలోకి వచ్చిన నాటినుంచి అనేకానేక ఫాసిస్ట్ చట్టాలను రూపకల్పన చేయటమే కాకుండా ఈ రోజు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అవహేళనగా, కించరపరుస్తూ వ్యాఖ్యలు చూస్తే ఈ దేశ రాజ్యాంగ కర్త పై ఈ బీజేపీకి ఉన్న చిత్తశుద్ధి ఎంతో తేటతెల్లమైందన్నారు. డాబిఆర్ అంబెద్కర్ అనేప్రపంచ మేధావి మీద బీజేపీకి ఉన్న భయం, విద్వేషమై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మాటల్లో సాక్షాత్తు పార్లమెంటు సాక్షిగా వ్యక్తం అయింది. ఆవిద్వేషంమే ఈరోజు రాహుల్ గాంధీ మీద కాంగ్రెస్ పార్టీ మీద దిష్టిబొమ్మలా తగలేడుతూ హింసాని ప్రేరేపించే స్థాయికి వచ్చింది. నిన్నానో మొన్ననో ఈరాష్ట్ర ముఖ్యమంత్రి40ఇయర్స్ ఇండస్ట్రీఅని చెప్పుకునే సీబీన్ గారు మాట్లాడుతూ అంబేద్కర్‌ని కాంగ్రెస్ దగ్గరుండి ఓడించిందని అనటం హాస్యాస్పదంగా ఉందని ఈ దేశానికి మొట్టమొదట న్యాయశాఖ మంత్రిని చేసింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు.ఇక్కడి లీలితి అసత్య కుమార్ గారు కూడా వంతపాడుతూ అంబేద్కర్ ని కాంగ్రెస్ అది చేసింది ఇది చేసింది అంటూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని భారత దేశ స్వాతంత్ర చరిత్రలో లేని బీజేపీ నాయకులకి చరిత్ర గురించి మాట్లాడే అర్హతేక్కడిది అన్నారు. ఈదేశాని దశదిశనిర్దేశించే భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా చేసి అంబేద్కర్ గారికి సముచిత స్థానం చరిత్రలో కల్పించింది కాంగ్రెస్ పార్టీయే అని గుర్తుచేశారు. ఈ దేశంలో హిందు కోడ్ బిల్లుని అడ్డుకున్నది బీజేపీ అని సాక్షాత్తు పార్లమెంటులో అంబేద్కర్ గారూ హిందూ కోడ్ బిల్లుని ప్రవేశపెడితే పార్లమెంటు బయట నెహ్రూ అంబేద్కర్‌ల దిష్టి బొమ్మలని, రాజ్యాంగ ప్రతుల్ని తగులబెట్టిన చరిత్ర బీజేపీ దాని దుయ్యబట్టారు. ఈదేశంలో ఉన్న అన్నివర్గాల ప్రజలకి ప్రత్యక్ష దైవం అంబేద్కర్. ఈదేశంలో స్వేచ్ఛ వాయువులు పేల్చుతున్నారంటే అంబేద్కర్ గారిచిన స్వేచ్ఛహక్కుల ద్వారానే... అయిన అనేక నేరల్లో శిక్ష అనుభవించి, సొంత రాష్ట్రం నుండి బహిష్కరణ చేయబడిన వ్యక్తి అంబేద్కర్ గారి పేరు ను పార్లమెంట్ లో మాట్లాడొద్దు అంటాడు. సిగ్గుందా ఈ బీజేపీ పార్టీకి అని విమర్శించారు నిజంగా అంబేద్కర్ పట్ల బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే బేస్గా హోం మంత్రి అమిత్ షాను భర్త రఫ్ చేయాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలీం రోషన్ జమీర్ జాఫర్ షబ్బీర్ షాయద్ కదర్ వలి నాభీ రసూల్ తాపిల్ దద్దఫీర్ సాధిక్ తదితురులు పాల్గొన్నారు.

## ఆయుర్ ఆధ్వర్యంలో జనవరి 10న విద్యార్థులకు పోటీలు

- కరపత్రాలు విడుదల చేసిన గవిమఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి



ఆయుర్ ప్రతినిధులతో కలిసి కరపత్రాలు విడుదల చేస్తున్న గవిమఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్రస్వామి

ఉరవకొండ, డిసెంబర్ 25 ప్రభాతవార్త

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయుర్ ఆధ్వర్యంలో జనవరి 10న శుక్రవారం ఉరవకొండ పట్టణంలోని కరిబసవస్వామి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటల నుండి విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయుర్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తాటికొండ వెంకట్ తెలిపారు. పట్టణంలోని స్థానిక గవిమఠం ఆవరణంలో బుధవారం జరిగిన కార్యక్రమానికి గవిమఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి ముఖ్య అతిధిగా హాజరై ఆయుర్ ప్రతినిధులతో కలిసి పోటీల కరపత్రాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయుర్ ప్రతినిధులు మాట్లాడుతూ జూనియర్ విభాగంలో 4,5,6,7 తరగతుల విద్యార్థులకు, సీనియర్ విభాగంలో 8,9,10 తరగతులు, సూపర్ సీనియర్ విభాగంలో ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు వకృత వ్ం, వ్యాసరచన, భగవద్గీత, వేషధారణ, యోగాసనాలు, యూత్ ఐకాన్ అవార్డు (18 సంవత్సరాలు పైబడిన వారికి మాత్రమే) పోటీలు జరుగుతాయన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందించడం జరుగుతుందని గెలుపొందిన విజేతలను అనంతపురంలో జరుగు జిల్లాస్థాయి పోటీలకు తీసుకెళతామన్నారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన వారికి మే నెలలో 3 రోజుల ఉచిత విహార యాత్రకు తీసుకెళతామన్నారు. బహుమతులను జనవరి 12న ఆదివారం సాయంత్రం 4 గంటలకు షిర్డిసాయి కళ్యాణ మండపంలో జరిగే కార్యక్రమంలో అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు

-కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచి పెట్టిన నాయకులు



తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఆ పార్టీ నాయకులు

ఉరవకొండ, డిసెంబర్ 25 ప్రభాతవార్త

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం క్రిస్మస్ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి క్రైస్తవులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు పంచారు. పలువురు మాట్లాడుతూ భగవంతుడైన ఏసు క్రీస్తు బెత్లహేము గ్రామంలో పశువుల పాకలో జన్మించి ప్రపంచం మోత్తాన్ని తన శాంతి సందేశాలతో ప్రభావితం చేసి గమానాన్నే మార్చి క్రీస్తు పూర్వం, క్రీస్తు శకంగా చెప్పుకులేనా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నరిశేటి విజయభాస్కర్, కార్యదర్శి మోపిడి గోవిందు, పట్టణ అధ్యక్షుడు మాదినేని రామాంజినేయులు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ దేవినేనిపురుషోత్ ్తం, ఇంద్రావతిమాజీసర్పంచ్ యర్రగుంట్ల వెంకటేష్, మాజీ వైస్ఎంపీపీపి.రాజేష్, ఎం.రామాంజినేయులు, ఎం.వరప్రసాద్, ఈడిగ వేణుగౌడ్, పల్లా నరసింహులు, ముద్దలాపురం రాజు, చంద్రబోస్, కురుబ రమేష్, తాజుద్దీన్, వడ్డే లాలుస్వామి, ప్రభాకర్, శంకర సుదర్శన్, బీరే శేఖర్, నిమ్మల ప్రసాద్, ఎర్రిస్వామి, నూతన్‌రామ్ పాల్గొన్నారు.

## ఏడు మంది జూదరులు అరెస్టు

అగళి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆర్‌జి పల్లి పొలిమేరలో పేకాట జూదం ఆడుతున్న ఏడు మందిని ఎస్.వీరేష్, సిబ్బంది అరెస్టు చేసి వారి వద్ద నుంచి 3200 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈసంరద్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. పేకాట జూదం, ఇసుక అక్రమరవాణా, కర్ణాటక మద్యం అమ్మకాలు, ఆన్‌లైన్ గేమింగ్, ఆన్‌లైన్ మట్కా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదన్నారు.

## రేపు జగద్గురు కర్తృ కరిబసవ రాజేంద్రస్వామి పుణ్యారాధన

- రుద్రాభిషేకం, మహా గణారాధనకు ఏర్పాట్లు



మఠం 7వ పీఠాధిపతి జగద్గురు కర్తృ కరిబసవ రాజేంద్ర మహాస్వామి

ఉరవకొండ, డిసెంబర్ 25 ప్రభాతవార్త

పట్టణంలోని గవిమఠ సంస్థానం 7వ పీఠాధిపతి జగద్గురు కర్తృ కరిబసవ రాజేంద్ర మహాస్వామి వారి 33వ పుణ్యారాధన కార్యక్రమాలు ఈనెల 27వ తేది శుక్రవారం స్థానిక మఠంలో జరుగుతాయని మఠం సహాయ కమీషనర్ కె.రాణి తెలిపారు. మఠం 8వ పీఠాధిపతులు జగద్గురు చెన్నబసవ రాజేంద్ర మహాస్వామి వారి ఆధ్వర్యంలో సుప్రభాతసేవతో ఆరాధనోత్సవాలు ప్రారంభమవుతాయని ఉదయం గణపతి పూజ, రుద్రాభిషేకం, స్వాముల దివ్య ఆధ్యాత్మిక సందేశం, మధ్యాన్నం 12 గంటలకు మహాగణారాధన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తులు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

- జిల్లా కన్వీనర్‌గా హిరణ్య, కో కన్వీనర్‌గా చత్రపతి




నూతన బాధ్యులకు ఆర్‌ఎస్‌యూ కండువా కప్పుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి

ఉరవకొండ, డిసెంబర్ 25 ప్రభాతవార్త

రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. యూనియన్ జిల్లా కన్వీనర్‌గా హిరణ్య, కో కన్వీనర్‌గా చత్రపతి, మండల అధ్యక్షుడిగా మల్లిను నియమించడం జరిగిందన్నారు. యూనియన్ నూతన బాధ్యులు విద్యార్థులు, విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## కనకదుర్గ అమ్మవారికి ఇరుముడి సమర్పించిన మాలదారులు

- పూర్తి అయిన ఉరవకొండ భక్తుల 41 రోజుల మండల దీక్ష



విజయవాడ కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో ఉరవకొండకు చెందిన భవాని మాలదారులు

ఉరవకొండ, డిసెంబర్ 25 ప్రభాతవార్త

ఉరవకొండ ప్రాంతానికి చెందిన దుర్గాభవాని అమ్మవారి మాలదారులు దీక్ష విరమించారు. బుధవారం తెల్లవారుజామున వారు విజయవాడకు చేరుకొని కనకదుర్గ అమ్మవారికి ఇరుముడి సమర్పించారు. 41 రోజుల మండల దీక్షను స్వీకరించిన మాలదారులు పదుల సంఖ్యలో వివిధ వాహనాల్లో విజయవాడకు చేరుకొని అమ్మవారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలు

-ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ మల్లెల జగదీష్



చాబాలలో జరిగిన క్రిస్మస్ పర్వదిన వేడుకల దృశ్యం

ఉరవకొండ, డిసెంబర్ 25 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలోని బ్రదరన్ అసెంబ్లీ చర్చిలో బుధవారం క్రిస్మస్ పర్వదిన వేడుకలు ఫాస్టర్ సీమోన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. వేడుకలకు గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు టైలర్ లాలు, ఆర్‌ఎంపీ వైద్యుడు సూఫీ కరీం, సంఘ పెద్దలు మహిపతి, కర్రెప్ప, మసాల ఈరన్న, నగేష్, బండారు ఓబులేషు, నారాయణ, మహిళా సభ్యులు లక్ష్మిదేవి, అంజినమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లారీ మోటారు సైకిల్ ఢీ

- మోటారు సైకిల్ వ్యక్తి తలకు తీవ్రగాయాలు



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి

బెలుగుప్ప, డిసెంబర్ 25 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలోని అనిమిరెడ్డిపల్లి గ్రామం బ్రహ్మం స్వామి గుడి వద్ద ఉదయం మోటారు సైకిల్, లారీ ఢీ కొనడంతో వ్యక్తి తలకు తీవ్ర గాయాలు అయినట్లు ఎస్సై తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కళ్యాణదుర్గం నుంచి సద్దాం హుస్సేన్, సన్నాఫ్ జామియా హుస్సేన్ (40) హుతియాదియారి గ్రామం. కళ్యాణదుర్గం నుంచి అనంతపురంకు మోటారు సైకిల్‌పై వెళ్తుండగా బ్రహ్మం స్వామి మటం దగ్గర బీహారు రాష్ట్రానికి చెందిన లారీ డ్రైవర్ పులివేంద్ర నిర్లక్ష్యంతో అతి వేగంగా వస్తున్నప్పుడు ఢీ కొనడంతో ఒక్కసారిగా ప్రమాదం ఏర్పడి మోటారు సైకిల్‌పై గల వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతనిని ఆసుపత్రికి తరలించారని, దీనిపై అతని తమ్ముడు ఇమామ్ హుస్సేన్‌పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## శ్రీ సద్గురు నారాయణయ్యారు రూడ్ స్వామివారి ఆరాధనోత్సవాలు



స్వామివారి రథోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



బెలుగుప్ప, డిసెంబర్ 25 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలో ఇరుపాపల్లి గ్రామంలో శ్రీ సద్గుర నారాయణయ్యార రూడ్ స్వామి 51వ ఆరాధనోత్సవాలు బుధవారం రోజు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. స్వాముల వారికి పూజలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అందులో భాగంగా సాయంత్రం స్వామివారి రథోత్స వాన్ని పుర వీధుల గుండా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. రాత్రిలో భజన పోటీలు సైతం నిర్వహించారు. మొదటి ప్రైజ్ 5వేలు, రెండో ప్రైజ్ 4వేలు, 3వ ప్రైస్ 3వేలు, నాల్గవ ప్రైజ్ 2వేలు, ఐదవ ప్రైజ్ వెయ్యి ఉంటుందన్నారు. 21 గ్రామాలు భజన పోటీల్లో పాల్గొన్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## భక్తి శ్రద్దలతో క్రిస్మస్ వేడుకలు



చర్చిలో ప్రేయర్ చేస్తున్న దృశ్యం

తాడిమర్రి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

తాడిమర్రి మండలంలో బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని క్రిస్టియన్లు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని చర్చీలను పలు రకాల పుష్పాలతో విద్యుత్‌దీపాలతో అలంకరించి క్రీస్తు శిలువలను, చిత్రాలను అలంకరించారు. తాడిమర్రిలోని పోలీస్‌స్టేషన్ వెనుక ఉన్న చర్చ్‌లోనూ, సాయిబాబా గుడి వద్దగల చర్చ్‌లోనూ, ఎమ్మార్సి భవన వద్దగల మరొక చర్చ్‌లో పలు గ్రామాల నుంచి వచ్చిన క్రిస్టియన్లతో సందడి నెలకొంది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్టియన్లకు పంచిపెట్టారు. చర్చ్ ఫాస్టర్లు ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి యేసు క్రీస్తు జీవిత విశేషాలను వినిపించారు. అలాగే మండలంలోని చిల్లకొండాయపల్లి, నెడిగల్లు, మరువపల్లి, దాడితోట, కునుకుంట్ల, పెన్నదరి, నార్సింపల్లి, పెద్దకోట్ల తదితర గ్రామాల్లో క్రిస్టియన్లు పాల్గొని క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకున్నారు.

## పేదల పాలిట పెన్నిధి మాజీ ప్రధాన వాజ్‌పేయి



అరటిపండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

తాడిమర్రి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మాజీ ప్రధానమంత్రి, బిజెపి నాయకులు అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలను బుధవారం తాడిమర్రి బిజెపి నాయకులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కిసాన్‌మోర్చ నాయకులు గంగలకుంట గోపాల్‌రెడ్డి, ఆధ్వర్యంలో అరటిపండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రామాపురంకి చెందిన బిజెపి నాయకులు చంద్రబాబు 20వేలు విలువచేసే రెండు టన్నుల అరటిపండ్లను ప్రజలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా గంగలకుంట గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. వాజ్‌పేయి జయంతిని నిర్వహించడం ఆనందంగా ఉందని ప్రధానమంత్రిగా, పార్టీ నాయకునిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి పేద ప్రజలను ఆదుకోవడంలో ఆయన మరుపురాని వ్యక్తిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. పలు రకాల సంక్షేమ పథకాలను పేదలకు అందించిన ఘనత వాజ్‌పేయికి దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా అరటిపండ్లను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు పోతులయ్య, చంద్ర, మీసాల కేశవరెడ్డి, గంగాధర్, మరువపల్లి శంకర్‌రెడ్డి, అనేక మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీసస్ కాలింగ్ మినిస్ట్రీస్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 25 ప్రభాతవార్త:

రాయదుర్గం పట్టణంలోని ఉన్న జీసస్ కాలింగ్ మినిస్ట్రీస్(జేసిఎం) చర్చిలో బుధవారం క్రిస్మస్ వేడుకలు, 10వ యానివర్స్‌డేలను దైవసేవకులు సొలొమను హంపన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవరెండ్ సమూయేల్ రవికుమార్(బళ్లారి), జేసిపి అధ్యక్షులు సొలోమాను హంపన్న, సంఘ పెద్దలు తదితరులు యేసు ప్రభువు యొక్క బోదనలు చేశారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న క్రైస్థవ మహిళలు.

## పావగడ శ్రీశనేశ్వరస్వామిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్యాం సుందర్



ఆంధ్రప్రదేశ్ హైకోర్టుప్రధాన న్యాయమూర్తి శ్యాం సుందర్ కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

పావగడ, డిసెంబర్ 25 ప్రభాతవార్త

పావగడలో అత్యంత ప్రసిద్ధి గాంచిన శ్రీ శణేశ్వరస్వామిని బుధవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్యాం సుందర్ దర్శించుకుని శీతలాంబ దేవికి, శని మహాత్మస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం పండితులు పూర్ణ కుంభంతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్యాం సుందర్‌కు స్వాగతం పలికారు. తాలూకాలోని నాగలమడక సుబ్రహ్మణ్ణశ్వర స్వామి, పావగడ పట్టణంలోని శ్రీకోటె ఆంజినేయస్వామిని దర్శించుకున్నారు. ఈ పూజలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కుటుంబ సభ్యులతోపాటు బత్తినేని నాని, రవి తదితరులు పాల్గొన్నారు. యస్‌యస్‌కె సంఘం మాజీ అధ్యక్షులు కెవి.శ్రీనివాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్యాంసుందర్‌ను కుటుంబ సబ్యులను సన్మానించారు.

**దేవాలయానికి రూ.10వేలు విరాళం అందజేత :** పావగడ తాలూకాలో అ్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీశణేశ్వమహాత్మ దేవస్థానాన్ని బుధవారం దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్యాం సుందర్ ఎస్ఎస్‌కె అన్నపూర్ణేశ్వర దాసోహం ట్రస్ట్ 10వేలు విళాళంగా అందజేశారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని నలుగురికి గాయాలు

పట్టణ శివారు జాతీయ రహదారిలో ఘటన

ఉరవకొండ, డిసెంబర్ 25 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణ శివారు అనంతపురంబళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో బుధవారం రాత్రి ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో నలుగురు గాయపడ్డారు. ఉరవకొండ నుండి కూడేరు కు వెళ్తున్న ద్విచక్ర వాహనం, చిన్న ముష్టురు నుండి ఉరవకొండ కు వస్తున్న ద్విచక్ర వాహనం భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో పరస్పరం ఢీకొనడంతో కూడేరుకు వెళుతున్న ద్విచక్ర వాహనం లోని వినోద్, ఉరవకొండ కు వస్తున్న పాత పేటకు చెందిన శంకరయ్య, ఆయన భార్య లక్ష్మి, కొడుకు వికాస్ గాయపడ్డారు. వారిని స్థానికులు ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. పోలీసులు ఘటనపై ఆరా తీస్తున్నారు.

## హ్యూమన్ రైట్స్ జోనల్ అధ్యక్షురాలుగా గొర్తి భారతీదేవి నియామకం




హ్యూమన్ రైట్స్ జోనల్ అధ్యక్షురాలుగా నిజమక పత్రం అందుకుంటున్న గొర్తి భారతీదేవి


ధర్మవరం రూరల్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మానవ హక్కులు వాటి విధులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని గొర్తి భారతిదేవి తెలిపారు. ఈ సందర్భంగా వారు వారి స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ.. సమాజంలో చేసిన సహాయ సహకారాలు సేవలను గుర్తించి సేవా దృక్పథంతో తనకు జోనల్ అధ్యక్షులుగా నియమించినందుకు తాను సంతోషిస్తూ, భవిష్యత్తులో అన్ని విధాలుగా అందరికీ అందుబాటులో ఉంటూ మానవ హక్కులపై పోరాటాలు సలుపుతానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతను అప్పగించినందుకు తప్పక నా విధులలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారని తెలిపారు. అనంతపురంలోని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కార్యాలయంలో నాకు ఈ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. పేదలకు వివిధ రకాలుగా సేవలు చేస్తూ, ఆసుపత్రిలో వ్యాధి గ్రస్తులకు అన్నదాన కార్యక్రమాలతోపాటు ఎన్నో సామాజిక సేవలు చేయడం జరిగిందని తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం తాను ఒంటరిగా నిలబడి చేసిన సేవలను గుర్తించడం నా అదృష్టంగా భావిస్తానని తెలిపారు. అంతర్జాతీయ మానవ హక్కుల సమితి వ్యవస్థాపకులు, అంతర్జాతీయ అధ్యక్షులు డాక్టర్ ముజాహిద్ నుంచి రావడం గరి ౦చ దగ్గ విషయమని తెలిపారు. తన భర్త గొర్తి సుధాకర్ నాయుడు కూడా తనకు అండగా ఉంటూ సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తూసహాయ సహకారాలు అందించడం జరిగిందని తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ముజాహిద్‌కు, షేక్ షరాఫ్ సోహెబ్‌కు, డాక్టర్ ప్రశాంతికి, సిద్ధ వెంకటరమణకు, నాకు సహాయ సహకారాలు అందించిన వారందరికీ వారు పేరుపేరునా అభినందన కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలు

-సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక వక్తగా హాజరైన బిల్లిగ్రహమ్

ఉరవకొండ, డిసెంబర్ 25 ప్రభాతవార్త



సందేశానిస్తున్న ప్రత్యేకవక్త హైదరాబాద్‌కు చెందిన బిల్లిగ్రహమ్

ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా జరుపుకునే క్రిస్మస్ పండుగ బుధవారం ఉరవకొండ ప్రాంతంలో క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రముఖ సీఎస్ఐ చర్చిలో ఫాస్టర్ ప్రమీలా జోసఫ్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు హైదరాబాద్‌కు చెందిన బిల్లిగ్రహమ్ ప్రత్యేక వక్తగా హాజరయ్యారు. ఉదయం ప్రత్యేక ప్రార్థనలు, క్రీస్తును స్తుతిస్తూ గేయాలాపనల అనంతరం ఫాస్టర్, ప్రత్యేక వక్త, సంఘం పెద్దలు కేక్‌ను కట్‌చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాత్రి చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నాటికలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో సీఎస్ఐ చర్చి సంఘం కార్యదర్శి ఎం.ఎన్.షాహీన్, కోశాధికారి యం.భాస్కర్‌బాబు, సభ్యులు సాకే భాస్కర్, ఎం.లాలుప్రసాద్, వంశీబాబు, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



సీఎస్ఐ చర్చిలో జరిగిని క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఫాస్టర్ ప్రమీలా జోసఫ్, ప్రత్యేక వక్త బిల్లిగ్రహమ్, సంఘ పెద్దలు

